***RELEASED FROM***

***CPI(M) state office***

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202
E-mail: cpimap@gmail.com

# - వామపక్ష పార్టీలు

ప్రచురణార్థం/ ప్రసారార్థం: విజయవాడ,

తేది : 30 సెప్టెంబరు, 2018.

## కాకినాడ సెజ్ భూములలో రైతుల అరెస్టుకు ఖండన

తూర్పు గోదావరి జిల్లా జిఎంఆర్ సెజ్ ప్రాంతంలో అవార్డు నిరాకరించిన రైతులు ఈ వ్యవసాయ సీజన్‌లో తమ భూముల్లో నాట్లు వేసుకోవడానికి పయత్నించిన రైతులను అరెస్టు చేయడాన్ని వామపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి.

రమణక్కపేట పరిసర ప్రాంతాల్లో 300 మంది, రావివారిపోడు పరిసరాల్లో 300 మంది రైతులు నాట్లు వేసుకోవడానికి పూనుకున్నప్పుడు ప్రభుత్వం పోలీసులను వినియోగించింది. సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, రాష్ట్ర రైతు సంఘంనాయకులు పి.నరసింహారావు తదితరులతోపాటు ఒక్కో కేంద్రంలో 100 మంది చొప్పున ఈ రెండు కేంద్రాలలో సుమారు 200 మందిని అరెస్టు చేశారు. రమణక్కపేట పరిసర ప్రాంతాల్లో రైతులను కొత్తపల్లి, గొల్లప్రోలు, తిమ్మాపురం పోలీసు స్టేషన్‌లలోనూ, రావివారిపోడు ప్రాంతం రైతులను అన్నవరం, కాకినాడ పోర్టు, సబ్బవరం, ఇంద్రపాలెం, పిఠాపురం, పిఠాపురం రూరల్ పోలీస్ స్టేషన్‌లలో నిర్బంధించారు. రైతుల దగ్గర నుండి భూమి తీసుకున్న 5 ఏళ్ళలో ప్రాజెక్టులు కట్టాలనే నిబంధన ఉన్నా 12 ఏళ్ళవుతున్నా ఏ ఒక్క ప్రాజెక్టు రాలేదు. రైతులకు ఉపాధి లేదు. జీవనోపాధి దెబ్బ తిన్న రైతాంగం, అవార్డు నిరాకరించిన రైతాంగం తిరిగి తమ భూములు సాగు చేసుకోవడం న్యాయమని ఆ ప్రాంత రైతులు భావిస్తున్నారు.

వెంటనే అరెస్టు చేసిన వారందరినీ విడుదల చేయాలని, రైతుల భూములు రైతులను సాగు చేసుకోనివ్వాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

| | | |
|---|---|---|
| (పెనుమల్లి మధు)<br>సిపిఐ (యం) | (కె.రామకృష్ణ)<br>సిపిఐ | (వై.సాంబశివరావు)<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ |
| (గుర్రం విజయకుమార్)<br>సిపిఐ(యంఎల్) | (కాటం నాగభూషణం)<br>యంసిపిఐ(యు) | (బి.బంగార్‌రావ్)<br>సిపిఐ(యంఎల్) లిబరేషన్ |

| | | | |
|---|---|---|---|
| (చిట్టిపాటి వెంకటేశ్వర్లు)<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ | (బి.ఎస్. అమర్‌నాథ్)<br>యస్‌యుసిఐ(సి) | (పి.వి.సుందరరామరాజు)<br>ఫార్వర్డ్‌బ్లాక్ | (జానకి రాములు)<br>రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ |